# కంచికి చేరని సువర్ణదాహం

కొలనుపాక మురళీధరరావు

"హాయ్ అంకుల్, రేపు మీరు వూళ్ళోనే వుంటారా?"

'ఎవరూ మాట్లాడుతూంది' రాజశేఖర్, చంద్రశేఖరుకు, నీకే ఫోను ఇస్తూ

'నేనే ప్రసన్న అంకుల్, గుర్తుపట్టలేదా?'

ఈమధ్య ఇదొకటి ఎవడో సెల్‌ఫోను చేయడం, 'హాయ్' అనడం గుర్తు పట్టలేదా'యని ఒక ఐ.క్యూ., విసుక్కున్నాడు చంద్రశేఖర్. అప్పుడే ఆఫీసుకు వెళ్ళే తొందరలో తయారు అవుతూ ఫోను కట్ చేశాడు.

మళ్ళీ ల్యాండ్ ఫోను రింగైంది. 'హలో ఆంటీ నేను ప్రసన్నను మాట్లాడు తున్నాను. రేపు గాని, ఎల్లుండిగాని ఇంటివద్దనే ఉంటున్నారా? ప్రసూన విసుగ్గానే ఫోన్లో అంకుల్ ఆఫీసుకెళ్ళే తొందరలో వున్నారు. 'ఐదు పది నిమిషాల తరువాత మళ్ళీ చేయి అంటూ ఫోను పెట్టేసింది.

ప్రసన్న తన ఆడపడుచు కూతురు తనతో ఏం పనో? తన వయసు కూడా కాదు చాలా ఆక్టివ్‌గా ఉంటుంది. ఎప్పుడూ ఏదో బిజీబిజీగా తిరుగు తూంది. భర్త పెద్ద ఉద్యోగస్తుడు. డబ్బుకేం కొరతేం లేదు. అయినా ఇంట్లో కూర్చుని తింటే గుట్టలైనా అరుగుతాయంటూంది.

"డబ్బు జబ్బు" పట్టుకుందేమో, ఎప్పుడూ ఏదోక విధంగ డబ్బు సంపాదించాలనే తపన, ఆశ, క్లబ్బుక్కూడా వెడుతూంది. అది కూడా బిజినెస్‌గా మార్చుకునే తెలివితేటలు గల చలాకీ అమ్మాయి.

'ఏం ఆంటీ? ఏదో ఆలోచిస్తూ కూర్చున్నారు పక్కింటి కామాక్షమ్మ కూతురు పంకజం అప్పుడే లోపలికొస్తూ.

ఇక ప్రసన్న పంకజం కలిస్తే అంతా వ్యాపార సంబంధమైన భాష, తనకు కొంత అర్థమై కొంత అర్థం కాకున్న లేచి వెడితే బావుండదు అని అలాగే కూర్చుండి పోతూంది. ఎప్పుడైనా తన ఇంట్లో ఆ ఇద్దరు కలుసుకున్నప్పుడు అంతా కమర్షియల్ వాతావరణం.

మళ్ళీ టెలిఫోను మోగింది. హలో నేను ప్రసన్నను మాట్లాడుతున్న 'పంకజం వచ్చిందా ఆంటీ'. అవతల వైపు ప్రసన్న.

ఆ, వున్నది ఫోను ఇస్తాను, పంకజాన్ని ఫోను అందించి, తాను దూరంగా జరిగింది.

ఆ చెప్పవే ప్రసన్న ఏంటీ విశేషాలు?

శని ఆదివారాలు సెలవుల్లో మీ ఇంట్లో లేదా ప్రసూనాంటీ ఇంట్లో కలుసుకుందాం. వీలవుతుందా కనుక్కో ప్లీజ్.

"ఎందుకంట ఆ రోజు మీ అంకుల్ ఇంట్లోనే ఉంటారు అంది ప్రసూన. మద్రాసు నుండి ప్రముఖ సినిమాయాక్టర్లు మరి స్నేహితులు వస్తున్నారు. మనవాళ్ళను కొంతమంది కలుస్తారంట". ఆవలివైపు నుండి ప్రసన్న సినీయాక్టర్లనగానే ప్రసూన రెండవ కూతురు శిరీష "అమ్మా అందర్ని రమ్మని చెప్పమ్మా ఏంచక్కా ఇంటిపట్టునే వుండి సినిమాయాక్టర్లను చూడవచ్చు. ఇంకా మా స్నేహితులను తీసుకొస్తాను" హుషారు నిండిన కంఠంతో శిరీష.

ఇంకా మన వూరివారందర్ని రమ్మనలేదు. వెటకారంగా ప్రసూన.

"సరే ప్రసన్నను రమ్మను అంది అయిష్టంగానే ఆడపడచు ఏమన్న అనుకుంటుందేమో నన్న భయంతో ఒప్పుకోకపోతే అదొక తంటా.

హాయ్ ప్రసన్న ఆంటీ ఒప్పుకుంది. ఎంతమంది వస్తారో తెలిపితే కాఫీ, టీ, వగైరాలు నేను ఏర్పాటు చేయిస్త" పంకజం.

'ఓ.కే. ఐదారుగురుంటారు. లాప్‌టాప్‌కూడా తీసుకొని వస్తున్నారు. డి.వి.డి కెమెరాలు వగైరా.

"ఏంటీ ఏదైన కమర్షలైజ్ విజిటా?" అంది పంకజం.

"అంతా సర్‌ప్రైజ్ ఇక ఉంటాను బై బై"

"ఏంటీ పంకజం, ప్రసన్న, నీవు కల్సి ఏదో గూఢపురాణీ చేస్తున్నారా" అప్పుడే లోపలికి వస్తూ సుధీర్ ప్రసూన పెద్దబ్బాయి పంకజంతో వస్తాను ఆంటీ అంటూ పంకజం వెళ్ళింది మౌనంగా.

"అన్నయ్యా ! మన ఇంటికి ఈ శని ఆదివారాలు వి.ఐ.పి. గెస్టులొస్తారట. అందులో ప్రముఖ సినిమావాళ్ళు మద్రాసు నుండి హైద్రాబాదు నుండి 'కొందరు వస్తారని ప్రసన్న పంకజంతో ఫోన్లో చెబుతూంటే విన్నాను.

"ఎందుకోమరి ఏదో పెద్ద విశేషమున్నట్టే ఏదైన కొత్త ప్రాజెక్టా?

"ఏమో మరి చూద్దాం" అంది ప్రసూన నిర్లిప్తంగ మొదటి నుండి తను మంచి గృహిణిగ, తల్లిగ, ఇల్లాలుగా ఉండి ఏ బాదరబందీ లేక బేషజాలకు పోక ఉన్నదాంట్లోనే ఇల్లు దిద్దుకోవాలనే తత్వం గలది. అనుకోకుండా చంద్రశేఖర్‌గారు శని ఆదివారాలు సోమవారాలు ఇన్‌స్పెక్షన్ డ్యూటీ పడి కరీంనగర్‌కు వెళ్ళారు.

శుక్రవారం సాయంత్రం నుండే శిరీష హడావిడిగా తిరుగుతూనే రేపు ఏం డ్రెస్ వేసుకోవాల, తనక్కూడా సినిమా ఛాన్సు వస్తే బావుండు ఈ మధ్యే, 'పాడాలని' ఉంది ప్రోగ్రాంలో పాల్గొంది. మళ్ళీ 'ఐడియా సరిగమపలో' అవకాశము కొరకు ప్రయత్నం చేస్తుంది. తన స్నేహితుల ప్రోత్సాహం కూడా నీవు శ్రీదేవిలాగ ఉంటావే, అచ్చం జానకీలా పాడుతావే అంటూ ఐస్‌క్రీంలు, టీ, టిపిన్లు లాగిస్తుంటారు.

శనివారం పదిగంటలకే చంద్రశేఖర్ గారింటి ముందు మూడు ఇన్నోవా కార్లు వచ్చి ఆగి ఆగగానే పంకజం వాళ్ళమ్మ కామాక్షమ్మలు బయట కొచ్చి హాయ్ ప్రసన్న అంటూ మాటలు కలుపుతూ ప్రసన్న "ఆంటీ గెస్టులొచ్చారు, పెద్ద గొంతుకతో

శిరీష వెంటనే బయటకొచ్చి వెల్కం రండి ప్రసన్న బావున్నావా?" ప్రశ్నలతో అతిథులను ఇంట్లోకి ఆహ్వానించింది. ముఖంలో ఆనందం తాండవిస్తుండగా.

ఇంట్లో భారీగా ఏర్పాటు చేసినట్టుంది. వచ్చిన అతిథులకు సకల మర్యాదలు చేసిన తరువాత ఈవిడగారు ప్రముఖ సినీ డైరెక్టరు రమేష్‌గారి సతీమణి. రమణి.

వీరు ప్రఖ్యాత సినిమా నాయకుని కూతురు సువర్ణ

ఇక వీరున్నారా ప్రముఖ, అందరికి తెలిసిన నాట్యాచారిణి సువర్చల. నాపక్కన కూర్చున్నవారు అందరి నాల్కల్లో ప్రతిరోజు మనం పాడుకునే నేపథ్య గాయకులైన సుబ్రహ్మణ్యం గారి పుత్రుడు, సుమన్‌గారు. "నీవు ఇటురా, ఇతను ఒకప్పుడు మామూలు ఆటో డ్రైవరు ఇప్పుడు కోటీశ్వరుడై నాలుగు ఇన్నోవాలు స్వంతంగ కొని టాక్సీ నడిపిస్తున్నాడు. మా రథసారధి పార్థసారధి.

ఇంకొకతను టిప్‌టాప్‌గా ఐదేళ్ళకు ఐదు ఉంగరాలు అదేంటి అందరికీ నాల్గేళ్ళకే ఉంగరాలు ఉంటే ఇతను ఐదేళ్ళకు ఉంగరాలు జరిపించే కందువాతో గంభీరంగా కనిపిస్తున్నాడు. వీరే చౌదరిగారు మా టీం లీడర్.' ఇంతలో క్లిక్‌మంటూ కెమెరాలు తమపని తాను చేసుకుంటూ పోతు న్నాయి. మరిచానే వీరు ప్రముఖ కెమెరామెన్ యోగిగారు. అందరికీ, ఇంటిల్లిపాదికీ కామాక్షమ్మ, పక్కింటి మీనాక్షమ్మగార్కి పంకజం, సుందరిగార్లకు పరిచయం చేశారు.

ఇక మొదలుపెడదామా అంది సువర్ణగారు.

అలాగే అంది ప్రసన్న.


ఎదురుగా కెమెరామెన్ ఒకవైపు, మరొకవైపు డైలాగు చెప్పించే మరొకరు నిలుచున్నారు.

ఏంటీ ఇదేదో సినిమా షూటింగ్‌లా వుందే అంటూ లంబోదరం గారు వచ్చారు.

'అరే బాబాయి గారూ ! రండి రండి బావున్నారా, ప్రసన్న ప్రసన్నవదనంతో ఆహ్వానించింది. ఆయనొక బంగారు గని.

ఈరోజు మన ప్రసూన ఆంటీ ఇంట్లో "సువర్ణదాహం" షూటింగ్ ఏర్పాటుచేశాం బాబాయి గారు. మీరు కూడా మెంబరే కదా అర్థవంతంగా అంది ప్రసన్న.

మరీ మంచిది ప్రసూన ఇంట్లో జరగడం ఇక్కడివారికి మనస్కీం గురించి ఈ షూటింగ్ ద్వారా తెలియజేయడమే గాక వార్ని కూడా మనమెంబర్లుగా చేర్చుకోవచ్చు. లంబోదరగారు కండువా సవరించుకుంటూ ఇంతలో రమణి "యాక్షన్" అనగానే ముందుకు వచ్చింది ప్రసన్న.




'ఆగండి ఒక్క నిమిషం, సువర్ణ అనడంతో అక్కడే ఆగిపోయింది ప్రసన్న.

మన సువర్ణదాహం, ఇంతకుముందు జరిగిన ఎపిసోదులను వీళ్ళకు చూపిద్దాం అంటూ వీడియో ఆన్ చేసింది సువర్ణ. వీడియోల్లో బాంకాక్, హాంకాంగ్, అమెరికా, యూరోప్, బెర్లిన్, జర్మనీ, జపాన్, బ్రెజిల్, ఎడెన్స్ ఇతర విదేశాల ఆఫీసులు, వ్యాపార స్థలాలు చూపించారు వీక్షకులకు, ముఖ్యంగా హాంకాంగ్ పట్టణం మళ్ళీ చూపిస్తూ అక్కడ ఒక క్షణం బ్రేక్ ఇస్తూ రోజు రోజుకు ప్రతిదానికి ధరలు పెరుగుతున్నాయి. ఒక్కరి సంపాదనతో ఇల్లు గడపటంలో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబీకులు ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం వల్ల కుటుంబంలో ఒత్తిళ్ళు ఎక్కువై పోతూంది. దీనికి తోడు కొంతమంది మహిళలు తమ భర్తలు ఆఫీసులకో మరే ఇతర వారి వృత్తులకో హాజరవుతూంటారు ఆ సమయంలో ఈ మహిళలు ఇరుగింటి పొరుగింటి ఆడవారితో కాలక్షేపం కోసం కబుర్లు చెప్పుకుంటూ తమ సమయం వృధా చేయడం వల్ల ఆర్థిక ఒత్తిళ్ళు తగ్గిపోతాయనే భ్రమలో ఉంటారు. కాని ఇలాంటి కబుర్లవల్ల వచ్చే లాభ మేమూండదు. తమ భర్తలకు చేదోడు వాదోడుగా తమ ఖాళీ సమయంలో తమ వంతు తమ ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకోవడం కోసమే ఈనాడు మన ప్రసూన గారింట్లో సమావేశమైనాము' అంది సువర్చల గొంతు సవరించుకుంటూండగా

"మనం మహిళలం సమిష్టిగా కల్సి మన కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం హాంకాంగ్‌లో "గోల్డ్‌క్వెస్ట్" అంటే సువర్ణదాహం స్కీం స్థాపించి అరవైఆరు కంపెనీలద్వారా విరామ సమయాలలో విదేశీయానం, టెలికాం, ఫైనాన్స్, జువెలరీ, టీ, ఇతర మాధ్యమాలలో పెట్టుబడులు పెట్టి తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే విధానాలలో 'గోల్డ్‌క్వెస్ట్ ఒకటి. 'కాంతా కనకం' అంటే ఇష్టముందని వారుంటారా 'మీ ఇల్లు బంగారం కాను' అంటూ దీవిస్తారే అదే విధంగా ఈ గోల్డ్‌క్వెస్ట్ సంస్థలో సభ్యులుగా చేరి అంచెలంచెలుగ వారం రోజులలో రూ॥5,75,000/-లు సంపాదించే స్కీం తెలియజేయుటకై మద్రాసు నుండి క్వెస్ట్ ఇండియా బృందం ఇక్కడికి రావడం జరిగింది. అంటూ సుదీర్ఘంగా ఆకర్షణీయంగా శ్రోతలను ఆకట్టుకునే విధంగా తన అభినయంతో తన ప్రాజెక్ట్ వివరాలు తెలుపసాగింది. "ప్రసన్నా మీకెన్ని గోల్డ్‌కాయిన్స్ వచ్చినవి. ఇంతవరకు ఎన్ని వేల రూపాయల చెక్కులొచ్చినవి. మీకు నచ్చిన గోల్డ్‌కాయిన్స్ ఇంకా సిల్వర్ కాయిన్స్‌కూడా వచ్చియుండవచ్చు గదా చెక్కులు వీళ్ళందరికి చూపించండి."

"అబ్బ శ్రీ గణేష్ ఎంత ముద్దుగ ఉన్నాడు. అరే వెంకటేశ్వరస్వామి భలే బాగుందే, అబ్బో అష్టలక్ష్మి ఎంతందంగా ఉందో,' మా ఇష్టదైవం షిర్డిసాయిబాబా గోల్డ్‌కాయిన్స్ పచ్చగ మిలమిల మెరిసిపోతున్నాయి. పూరి జగన్నాథుడు బలభద్రుడు, మహాత్మాగాంధీ, ఆదిశంకరాచార్యులు సిల్వర్ కాయిన్లు ముచ్చట గొలుపుతున్నాయి. ఇంకా దాదాపు తన పెట్టుబడి ముప్పై రెండువేలు పోగా ఏబదివేలు అదనంగా చెక్కులువచ్చినట్లు జిరాక్స్ కాపీలు చూపించింది. ఇవన్నీ ఒక ఆరునెలల్లో ఏబై వేల రూపాయలు ఆడుతూ పాడుతూ సంపాదించినై. దేవుడు మేలు చేస్తే ఇంకా రెండునెలల్లో మరి ఇరువై అయిదు వేల రూపాయలు వస్తవి. ధీమాగా చెప్పింది ప్రసన్న అందరితో.

"ఏమే, ప్రసన్నా నాతో ఒక్క మాటైనా చెప్పలేదే గోల్డ్‌క్వెస్టు గురించి నిష్ఠూరంగా అంది పంకజం.

నీకు ఈ స్కీం మీద ఇంటరెస్ట్ ఉందో లేదో అదీ గాక నీవేమో 'ఆంవే' నైస్ ఇండియా అఫ్ కోర్సు ఈ మధ్య జనాలకు కుచ్చుటోపీ పెట్టపోయిందిలే. నీకు ఇంకా బిజీబిజీగా ఉండే బిజినెస్‌లు వున్నాయి గదా అందులో మునిగితేలుతున్నావని చెప్పలేదే. ప్రసన్న 'సారీ' చెబుతూ అంతేనా లేక ఎనీ ప్రాబ్లం. ప్రొఫెషనల్.. అంటూ ఆగింది, పంకజం.

అది నీ స్కిల్‌మీద ఆధారపడి ఉన్నది. నీ విజయం ఇది నా ప్రతిభ మీద ఉన్నది. నీవు గాని . మనవాళ్ళెవరైనా ఈ గోల్డ్‌క్వెస్టులో చేరితే మన మేడం సువర్చల మరి పుష్పగారు వివరిస్తారు.

'ఓ.కే. ఇక శ్రద్ధగా వినండి అంది పుష్ప గారు, మీరు చెప్పండి అంది సువర్చల మేడం వైపు చూస్తూ. మనం గృహిణులం చదువుకున్నవాళ్ళం

అవకాశాలను చక్కగా వినియోగించుకోవాలి అనవసరంగా సమయం వృధా చేయకుండా సమర్థవంతంగా ఎదుటి వాళ్ళను కన్విన్సు చేయడమే దీని ముఖ్యోద్దేశం. ఇది వ్యాపారం కాదు. పాడైపోయే సరుకు కాదు. చట్టవిరుద్ధమైనది కూడా కాదు. దీనికి అంతర్జాతీయ మార్కెట్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్‌కాం. క్వెస్ట్ ఇండియా ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు.

ఇకపోతే మీరు చేయవలసిందంతా

మీకు నచ్చిన గోల్డ్‌కాయిను గాని లేదా ఐదు సిల్వర్‌కాయిన్స్, తొంబై తొమ్మిది ప్యూర్ గోల్డ్ లేదా ప్యూర్ వెండి కాయిన్స్ ఖరీదు చేసుకోవాలి. ముందుగ మీరు ముప్పది రెండు వేల రూపాయలు జమకడ్తే పది రోజుల తరువాత మీకు కొరియర్ ద్వారా మీరు కోరుకున్న బంగారుది ఒక కాయిన్, ఒక వెండి కాయిన్ లేదా ఐదు వెండికాయిన్స్ దాదాపు పదివేలు విలువచేసేవి వస్తవి. ఆ తరువాత మీరు ఒక యూనిట్ సభ్యులవుతారు. తదుపరి మీరు ఇద్దర్ని ఎన్నుకొని వారిని కూడా మన ప్రోడక్ట్సు కొనుగోలుదార్లుగా చేర్చాలి. ఈవిధంగా మీరు ఆరుగుర్ని కొనుగోలు దార్లుగా చేర్పిస్తే మీకు పదకొండు వేల రెండు వందలు. ఆ విధంగా వారు ఆరూ ఆరు ముప్పది ఆరు మందిని చేర్పిస్తే మీరు కట్టిన బంగారు వెండి, చెక్కురూపేణ ముదుతుంది. ఈ విధంగా గొలుసు ఒకరినొకరు లింక్ చేసుకుంటూ ఎంత త్వరలో చేసుకుంటూ పోతుంటే కమీషన్ రూపేణా మీ కృషి ఫలితంగా చేరుతుంది.

"అప్పలస్వామి, అప్పలస్వామి" అని పిలిచింది సువర్చల.

ఎస్ మేడం ! అంటూ వినయంగా వచ్చాడు.

నీ గురించి వీళ్ళకు చెప్పు.

"అమ్మగార్లూ నేనొక ఆటో డ్రైవర్ని ఈ అమ్మగార్ని మైలాపూరు నుండి అన్నాసలై మరో మేడం గారింట్కి తీసుకపోయిన ఆడ రెండు గంటలు ఉన్న వారు మాట్లాడుకున్నదాన్ని బట్టి నేను కూడా మీ స్కీంలో చేరుతా అమ్మగారన్నా. కొంచెం రిస్కుతో పని బాబూ, నీకు ఇష్టంగా ఉన్నా మీ వాళ్ళ కూడా నీకు సహకారం చేస్తే మరి నీవు కూడా మెంబర్లను చేర్పిస్తే లాభసాటిగా ఉంటుంది. ఒకవేళ ఒకరిద్దరు అయిన మేము కూడా నీకు తోడుగ ఉండి ఒక యూనిట్‌గా అందరం కల్సి ఈ బిజినెస్ చేద్దాం. మరి నీ కిష్టమైన దేవుడిపేరు చెప్పు. తిరుపతి వెంకన్నస్వామి, అయితే నీకు ముప్పైరెండువేలు ముందుగ పెట్టుబడితో ఈ బంగారు గొలుసులో చేరాలి. అంతేగాదు లింక్ తెగిపోకుండా గొలుసు ఎంత పెద్దగా అవుతుందో అంతలాభం ఉంటూంది. ఆలోచించు మీ వాళ్ళతో తరువాత మళ్ళీ మనం తాంబళం వెళ్ళాలి వస్తారా. ఆ తరువాత జెమినీ సర్కిల్ వెళ్ళాలి. సరే మేడం. ఆ విధంగా ఈ అమ్మగారితో వారంరోజులు ఆటోలో తిప్పుతూ ఈ స్కీంలో చేరిన ఆరు నెలలకే స్వంత బండికొని ఈ అమ్మగారికి నడుపుతున్న. మరి ఈ మధ్యనే టాటాసుమో ఒకటి కొని మా అల్లుడికిచ్చిన. మరి నేనేమో ఇన్నోవా తీసుకొని మీ మేడములకు నడిపిస్తున్న. చూశారా స్వయం కృషితో మామూలు ఆటోడ్రైవర్ ఎంత ఎదిగిపోయేడో మీరే ఆలోచించండి, చెప్పింది. ఆవిడ మాటలకు శ్రోతలు కన్విన్స్ అయినట్టుగా "మేడం మరి మేము ఎవరిని చేర్పించకపోతే మాకు నష్టం కదా మావాళ్ళు ఊరుకుంటారా" అంది, పంకజం.

చూడమ్మ మీరు చేస్తున్న వ్యాపారంతో పెట్టుబడి పెట్టిన ఎన్ని నెలలకు సంవత్సరాలకు మీకు లాభం వస్తుంది. అది కూడా పోటీ ఈమధ్య ప్రతివృత్తిలో వ్యాపారంలో పోటీ ఉంది. పోటీ లేకుంటే ముందంజ ఉండదు. మేము ఎవరు బిజినెస్ చేయడంలేదో వారిని మా యూనిట్లో తీసుకొని మేము కూడా మా ప్రయత్నం చేసి వారిని ముందుకు తీసుకవెడతాం.

ఇంకా ఎవరికైనా సందేహాలున్నవా? సువర్చల అడిగింది.

మా డబ్బులకు గ్యారంటి ఏంటి మేడం, మా పెట్టుబడి మాకు తిరిగొస్తుందా? మీరు చేసే వ్యాపారం నాకు తెలుసు. ఇంకా షేర్ మార్కెట్ గురించి కూడా తెలుసు ప్రతి దాంట్లో రిస్క్ ఉంటూనే వుంటుంది. పడిపోతామని నదువకుండా ఉంటామా. అందరూ మౌనంగా ఉండిపోయారు.

"ఆరోజు ప్రోగ్రాం తిరిగి వీడియో అందరికి చూపించారు. ఈ ఎపిసోడ్ వేరే వారికి చూపిస్తాం. మీలో ఇంటరెస్ట్ ఉన్నవాళ్ళు ప్రసన్నగారికి చెప్పండి. బలవంతం లేదు. రేపు మళ్ళీ సుమలతగారింట్లో ప్రోగ్రామున్నది. అక్కడికి కూడా మీరు రావచ్చు. శ్రమ యిచ్చినందుకు మన్నించండి" అంటూ ప్రసూన గారి చేతులు పట్టుకుంటూ.

లాస్ట్ క్వశ్చన్ మేడం శిరీష.

ఏంటీ అన్నట్టూ మీ గ్రూపులో చేరితే ఎకనామికల్ గాకుండా మరేమైనా లాభమున్నదా? అడిగింది.

ఓ అదా, సొసైటీలో స్టేటస్ సింబల్ పెరుగుతూంది. మంత్రిగారి భార్యలు, సినిమాయాక్టర్ల కుటుంబాలు ఇంకా కంపెనీ డైరెక్టర్లు, డాక్టర్లు సమాజంలో హైక్లాసువారితో మూవ్ కావచ్చు.

అయితే నేను మీ గ్రూపులో చేరుతా. ఈ రోజే అంటూ ముప్పదిరెండు వేల రెండొందల రూపాయలు సువర్చలగారికి ఇవ్వగానే ఆమె రశీదు వ్రాస్తూ ఒక వారం రోజులలో నీవు నాకు చెప్పిన దేవత గోల్డ్ కాయిన్, సిల్వర్ కాయిన్ పంపిస్తాను. ఇంతకీ నీ ఇష్టదేవత ఎవరు? అష్టలక్ష్మి మేడం. అంది అయితే మళ్ళీ శుక్రవారం వరకు మీ ఇష్టదేవత



10-9-2008న హైదరాబాదు శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ జి.వి.యస్. సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన సభలో జి.వి.యస్ పురస్కారాన్ని అందుకుంటున్న డా॥ అద్దేపల్లి రామమోహనరావు. చిత్రంలో జి. రాధాకృష్ణ, కళా వేంకట దీక్షితులు, డా॥ రత్నాకర్, డా॥ బి. జయరాములు, డా॥ ఎస్వీ రామారావు, డా. జి. విశ్వనాథ్, డా॥ వి. నిత్యానందరావు ఉన్నారు.

మీ గృహలక్ష్మిగా చేరుతుంది. యు ఆర్ వెరీ లక్కీ ఒకటే ఈ కాయిన్ మిగిలింది. ఈ కాయిన్ అయిపోతే నెలరోజులకు వేరే ప్రోడక్టు వస్తుంది.

అయితే ఇంకొక డౌట్ మేడం. ఇవి ప్యూర్ గోల్డ్ గదా? నోడౌట్ మరి మాకు అక్కరలేనిది ఇంకేదైనా వస్తే.

ఆన్‌లైన్‌లో మీరు చూసుకుంటూ మీ దగ్గర ఉన్నదానికి వాళ్ళు డబల్ లేదా త్రిబుల్ రేటు ఇచ్చి కొంటారు. ఈ మధ్యనే క్రాస్ ఉన్నది లక్షరూపాయలకు మా కస్టమరు దగ్గరి నుండి వేరేవాళ్ళు కొనేశారు.

థాంక్యూవెరీమచ్ మీ అమూల్యమైన సమయం, అతిథి సత్కారంతో పాటు మీ కుటుంబంలో ఒకరు క్వెస్ట్ మెంబరుగా చేరినందుకు చాలా చాలా థ్యాంక్స్ అంది సువర్చల మేడంతో పాటు మిగతా వాళ్ళు.

"మీ లాంటి పెద్దవాళ్ళతో కలవడమే త్రిల్. మా ఇంటికి మీలాంటి వారెందుకు వస్తారు?" అంటూ సంతోషంగా శిరీష అందరి దగ్గర ఆటో గ్రాఫ్‌లు తీసుకుంది.

ఓ.కే. థ్యాంక్సు వన్స్ అగేయిన్ అంటూ ఆ ఇంటి నుండి బయటకొచ్చారు. వారితో ఇంటిల్లిపాది వారు సాగనంపేందుకు అందరికి టాటా బై బై చెప్పారు.

వారం రోజులు గిర్రున తిరిగాయి. శుక్రవారం పూట అప్పుడే లక్ష్మీపూజ చేసుకొని ప్రసూన తులసిచెట్టుకు ప్రదిక్షణ చేస్తుండగా 'కొరియర్' అంటూ కేక వినబడటంతో,

"శిరీషా ఎవరో వచ్చారమ్మా కాస్త చూడమ్మా "కేక వేసింది ప్రసూన. "అమ్మా నాకే కొరియర్" అంటూ గబగబా సంతకం చేసి కవరు అందుకొని, చూడగానే అందమైన పసిడి రంగుతో మిలమిల మెరుస్తూ అష్టలక్ష్మి, రజిత కాంతులతో విరాజిల్లుతున్న లక్ష్మీ కాయిన్సు కవరు తెరువగానే బాక్స్‌లో నుండి దర్శనమిచ్చాయి.

"అమ్మా అష్టలక్ష్మి మన ఇంటికి వచ్చిందే" అంటూ సంతోషంతో పూజా మందిరం ఆ గోల్డ్, సిల్వర్ కాయిన్స్ హారతి కర్పూరం ఇచ్చి కళ్ళకద్దుకుంది ఆనందంగా భక్తి శ్రద్ధలతో ప్రసూన కూడా చేతులు జోడించుకుంది.

మూడు నెలలు ముచ్చటగా గడిచాయి. శిరీష ఎంత ప్రయత్నించినా మెంబర్లు కావడం లేదు. అబ్బో కరువు కాలంలో ముప్పైమూడు వేలు పెట్టి తులం బంగారం ఎవరు కొంటారు అందులో నేను మరొక ఆరుగుర్ని చేర్పిస్తే గదా నా డబ్బులో సగమొస్తాయి. అంటూ మొఖం చాటేస్తున్నారు. ఇక స్నేహితులు 'ఆ ఒక్కటి అడక్కు' అంటున్నారు.

వారంరోజులు గడిచాయి.

మామూలుగానే ఉదయం టీవి ఆన్ చేసి వార్తలు ఛానల్ చూస్తుండగానే గోల్డ్‌క్వెస్ట్ గోల్‌మాల్ గోల్డ్‌క్వెస్ట్ వేసిన కుచ్చుటోపి బాధితుల మొరతో పోలీసులు రంగప్రవేశం దోషుల కోసం అన్వేషణ అన్ని ఛానెల్స్ ఇదే చూపిస్తున్నారు. అరె రండి ఇది విన్నారా మీ గోల్డ్‌క్వెస్ట్ భాగోతం అంటూ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులందరిని పిలిచి అన్ని ఛానెల్సు చూపించాడు. బాధితులు లబోదిబో దోషులు ఫరారు అంటూ మరో ఛానల్స్.

"ఇదేంటి ! శిరీష వెంటనే ప్రసన్నకు ఫోను చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుంది. పంకజం వాళ్ళ ఇంటికి పరిగెత్తింది కంగారుగ "పంకజం చూశావా ఎంత మోసం జరిగిందో దాదాపు కన్నీళ్ళు నిండిన కళ్ళతో. నాకు ప్రసన్న చెప్పపెట్టకుండా ఈ బిజినెస్‌లో దిగితే అప్పుడే అనుకున్నా 'ఏదో గోల్‌మాల్ ఉందని అక్కసుతో అంది. ఇప్పుడేం చేద్దాం. "మద్రాసుకు ఫోను చేద్దాం సువర్చల ఇంకా సువర్ణలకు ఫోను చేద్దాం పద మీ ఇంటికి అంటూ పంకజం కూడా ప్రసూన వాళ్ళింటికి వచ్చి తనకు తెలిసిన వాళ్ళందరికి ఫోన్లు చేసినా ఫలితం శూన్యం. అంతా అయోమయంగా ఉంది. మరుసటి రోజు అన్ని పత్రికల్లో అన్ని ఛానల్లో గోల్డ్‌క్వెస్ట్ దోషుల అరెస్టు. బాధితులకు నష్టపరిహారం చెల్లించేటందుకు యత్నం.

ఏ వ్యాపారం మోసం చేయడం లేదూ. అన్ని దగా చేసే బిజినెస్‌లే మేం ఎవర్ని మోసం చేయలేదు. పర్‌ఫెక్ట్‌గా చట్టపరంగా ఉంది. ఏ ఫీల్డ్‌లో లేదు మోసం ఒక సినీ ప్రముఖుడు విరుచుక పడి మరుసటిరోజు కాళ్ళబేరానికి వచ్చి బేషరుతుగా పత్రికా ముఖంగా టీ.వీల ద్వారా వినయంగా చేతులు జోడిస్తూ క్షమాపణలు కోరుతూ మన్నించమనీ తమలో ఒకరిగా భావించమని మరీ మరీ తల వంచుకొని మరోసారి వేడుకున్నాడు.

ఈలోగా గోల్డ్‌క్వెస్ట్ వారు బాధితులను అన్యాయం చేయం. మీకు మా స్కీం నచ్చకుంటే మీకు ఇచ్చిన గోల్డ్, వెండి కాయిన్స్ విలువ తీసి మిగతా డబ్బులు సెటిల్ చేస్తాం అతి వినయం తాటికాయ లంత అక్షరాలతో ప్రతి పత్రికలలో ప్రకటన చేసి చేతులు దులుపుకున్నారు. పోలీసువారు అన్ని పట్టణాల గోల్డ్‌క్వెస్ట్ ఆఫీసులను సీజ్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. గోల్డ్‌క్వెస్ట్ ప్రముఖులను అరెస్ట్ చేసి కోర్టుముందు హాజరు పరచగా బెయిల్ నిరాకరించడంతో కటకటాలపాలైె అంతా భ్రాంతియేనా అని కొందరు పాడుకుంటూంటే మనదేశంలో ఎన్ని స్కాములు, ఎన్ని స్కీములు రాలేదు. కొన్నాళ్ళ వరకు పత్రికల వారికి, టీవిల వారికి మేత ఆ తరువాత షరా మామూలే అని ధీమాగా గుట్టు చప్పుడు కాకుండా మరికొందరు. ఇదండీ లింక్ తెగిన బంగారు గొలుసు కథ. కంచికి చేరని "సువర్ణదాహం" కథ.